**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 55 బుధవారం, మే 29, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


# సొంతంగా ముందుకెళ్లం!: సీఎం రేవంత్

**మేడిగడ్డపై నిపుణుల కమిటీ, కేంద్ర ఏజెన్సీలు చెప్పినట్లే నడుచుకుంటాం: సీఎం రేవంత్**



న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ విషయంలో నిపుణుల కమిటీ, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు చెప్పినట్లే నడుచుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిరి సొంతంగా నిర్ణయాలు తీసుకోబోమని చెప్పారు. మేడిగడ్డలో ఎంతో కొంత నీళ్లు నింపి, ఎగువన ఉన్న అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు పంపినా.. అవి ఉంటాయో, ఊడుతాయో తెలియట్లేదని వ్యాఖ్యానించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నివేదిక సైతం అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పటిష్టతపై సందేహాలు వ్యక్తం చేసిందని తెలిపారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, తెలంగాణ ఆవిర్భావ వేడుకలపై పార్టీ పెద్దలతో చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన సీఎం తుగ్లక్ రోడ్డులోని అధికారిక నివాసంలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. '80 వేల పుస్తకాలు చదివి, సొంత తెలివితేటలతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేశారు. అల్లుడు హరీశ్‌రావు వరల్డ్ రికార్డు కోసం ఆగమాగం పనులు చేశాడు. ఇప్పుడు అది కూలింది. మేడిగడ్డలో కూలిన బ్లాక్‌ను సరిచేసి నీళ్లు నిలిపితే, ఇంకెన్ని బ్లాక్‌లు కూలతాయో తెలియదు. ఒకవేళ రెండున్నర మీటర్లలో మేడిగడ్డ నింపి అన్నారం, సుందిళ్లకు నీటిని పంపితే వాటి పరిస్థితి ఏంటో తెలియదు. ఒకవేళ భారీ వరదలు వచ్చి ఎల్లంపల్లి నిండితే ఆ వరద నీరు, ఎత్తిపోసిన నీరు అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ నుంచే కిందికి పోవాలి. ఇప్పటికే 52 టీఎంసీల ఎత్తిన నీళ్లు కిందకు పోయాయి. సముద్రంలోకి పోయిన నీటికి కరెంట్ బిల్లులు కట్టాం. 80 వేల పుస్తకాలు చదివిన తెలివి అట్లుంది. కాళేశ్వరం సమస్య.. 32 పళ్లలో ఒక పన్ను విరిగితే వచ్చిన సమస్య లాంటిది కాదు. విరిగింది వెన్నెముక. మేడిగడ్డ పునరుద్ధరణ అంశంపై ఇప్పటికే మూడు కేంద్ర ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. ఆ ఏజెన్సీలు ఇచ్చిన సిఫారసుల మేరకు ముందుకు వెళతాం..' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

### ప్రస్తుతానికి అంచనాలు, చెల్లింపుల జోలికి పోలేదు

'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వరకే జ్యుడీషియల్ విచారణ జరుగుతోంది. ఇక్కడి తప్పిదాలకు ఎవరు బాధ్యులో అది తేలుస్తుంది. ఇది కాకుండా అంచనాలు ఎందుకు తారుమారయ్యాయి, ఎస్కలేషన్ ఎంత..ఇలా కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వ్యవహారంపై విచారణ మొదలు పెడితే అది ఇక్కడితో ఆగదు. మొత్తం ప్రాజెక్టే ముందుకెళ్లదు. అంచనాల పెంపులో అవకతవకలను విచారిస్తూ పోతే ఏ ప్రాజెక్టూ ముందుకు పోదు. ప్రభుత్వం కూడా పనులు చేయించలేదు. బిల్లులు ఇవ్వలేదు. ఒకవేళ పనులు కొనసాగిస్తే విచారణకు ఆదేశించాక కూడా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది. అప్పుడు ఇందులో ఏదో మతలబు ఉందని మీడియానే రాస్తుంది. అందుకే అంచనాలు, చెల్లింపుల జోలికి పోలేదు. మేడిగడ్డ అంశం తేలాక దానిపై ఆలోచిస్తాం..' అని సీఎం వివరణ ఇచ్చారు.



## తెలంగాణ చరిత్రను చెరిపేయడమే

**కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్**

హైదరాబాద్: తెలంగాణ అధికారిక చిహ్నం, అధికారిక గీతం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. రాచరికపు గుర్తుల పేరిట తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి చార్మినార్, కాకతీయ కళాతోరణం తొలగింపు సరికాదన్నారు. అవి వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు, వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని అభివర్ణించారు. తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి వీటి తొలగింపు తెలంగాణ చరిత్రను చెరిపేయడమేనని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమేనని పేర్కొన్నారు. మంగళవారం 'ఎక్స్'లో ఆయన ఈ మేరకు పోస్టు చేశారు. ఒకపక్క రాష్ట్ర గేయంగా ఎంపిక చేసిన 'జయ జయహే తెలంగాణ' గీతంలో కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్ అని కీర్తిస్తూనే అధికారిక చిహ్నంలో వాటిని తొలగించి అవమానిస్తారా అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చార్మినార్ విశ్వనగరంగా ఎదిగిన హైదరాబాద్‌కు ప్రతీక అని, కాకతీయ కళాతోరణం సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక అధికారిక చిహ్నంలోనూ ఉన్న రాచరికపు గుర్తులను తొలగిస్తారా అని ప్రశ్నించారు. భారత జాతీయ చిహ్నంలోనూ అశోకుడి స్తూపం నుంచి స్వీకరించిన మూడు సింహాలున్నాయని, జాతీయ పతాకంలో దశాబ్దాలుగా ధర్మచక్రం ఉందని వివరించారు.



## ఇండియా కూటమి వస్తే ఇంటి పెద్దకు లక్ష

**పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్: ఇండియా కూటమి అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా ఇంటి పెద్ద బ్యాంకు ఖాతాలో రూ.లక్ష జమ చేస్తామని, మహిళలను మహారాణులుగా చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క హామీ ఇచ్చారు. మంగళవారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్‌కోట్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ తన 55 ఏళ్ల పరిపాలనలో ఏనాడూ పూజా కార్యక్రమాలను అడ్డుకోలేదన్నారు. కాంగ్రెస్ సర్కారు ఎప్పుడూ పేదల గురించే ఆలోచిస్తుందని, బీజేపీ మాత్రం పేదలకు రూపాయి కూడా ఇవ్వకుండా అదానీ, అంబానీ వంటి కొద్దిమంది పెద్దలకు మాత్రం రూ.16 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని మండిపడ్డారు. మోదీ 10 ఏళ్ల పాలనలో రూ.100 లక్షల కోట్ల అప్పులు చేసి దేశాన్ని అప్పులకుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. తమిళనాడులో 69% రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అదేవిధంగా అన్ని చోట్లా రిజర్వేషన్లు పెంచుతామని ఇండియా కూటమి చెప్పిందన్నారు.



## అధికార పార్టీ కోసం ఏ ఒక్కరినీ వదల్లేదు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన వాంగ్మూలం

హైదరాబాద్, సాక్షి: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలం.. సంచలన విషయాలను బయటపెట్టింది. ప్రతిపక్షం, పాలక పక్షం అని చూడకుండా.. నాటి అధికార బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పని చేసిన ప్రతీ ఒక్కరినీ లక్ష్యంగా చేసుకుని నడిచింది ఈ వ్యవహారం. గులాబీ పార్టీకి అవసరమైన పనులు చేసి పెట్టిన భుజంగరావు.. ప్రణీత్‌రావు సహకారంతోనే ట్యాపింగ్ చేసినట్లు తేలింది. భుజంగరావు వాంగ్మూలంలోని విషయాలు యథాతథంగా.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఆర్థికసాయం అందించే వారి ఫోన్ ట్యాప్ బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ వ్యతిరేక స్వరం వినిపించే నేతల ఫోన్లు ట్యాప్ ట్యాపింగ్ చేసి %బాబు%, టాస్క్ ఫోర్స్ సహకారంతో ముందుకు వెళ్లాం. ప్రతిపక్ష నేతలు విద్యార్థి నాయకులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశాం. ప్రతిపక్ష నేతల కుటుంబసభ్యుల ఫోన్లు, వాహనాలను ట్రాక్ చేశాం. .. జీహెచ్‌ఎంసీ ఎన్నికలతో మూడు ఉపఎన్నికల సమయంలో ట్యాపింగ్ చేశాం. రాజకీయ సమాచారాన్ని ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌తో పాటు మరో ప్రైవేట్ వ్యక్తి ద్వారా తెలుసుకున్నాం. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ సపోర్టర్ల ఫోన్లను ట్యాప్ చేశాం. మాదాపూర్ %బాబు% నారాయణ సపోర్ట్‌తో ఆపరేషన్ చేశాం. అక్టోబర్‌లో ఎన్నికల సంఘం రాధాకిషన్ రావుతో పాటు పలువురిని బదిలీ చేసింది. ఎలాగైనా సరే మూడోసారి బీఆర్ఎస్ను అధికారంలోకి తెచ్చేందుకు ప్లాన్ చేశాం. .. సివిల్ తగాదాలను సెటిల్ చేశాం. కంపెనీలు, వీఐపీలు, వ్యాపారవేత్తల పలు వివాదాలను బీఆర్ఎస్ నేతల సూచనలతో పరిష్కరించాం. రెండు ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి డబ్బులను పెద్దఎత్తున తరలించా ఎన్నికల ముందు బీఆర్ఎస్ నేతల ఆదేశాల ప్రకారం టాస్కోర్స్ వాహనాల్లో డబ్బులు తీసుకెళ్లాం. రియల్టర్ సంధ్యా శ్రీధర్‌రావును రూ.13కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనేలా చేశాం. మాట వినక పోతే క్రిమినల్ కేసులతో చిత్రహింసలు పెట్టాం. .. కామారెడ్డి ఎన్నికల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. బీజేపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డిపై ప్రత్యేక నిఘా పెట్టాం. హైకోర్టు జడ్జితో పాటు అడ్వకేట్ల ఫోన్లను ట్యాప్ చేశాం. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో నాటి మంత్రి కేటీఆర్‌పై విమర్శలుచేసిన ప్రతిఒక్కరి ఫోన్లను ట్యాప్ చేశాం అని భుజంగరావు తన వాంగ్మూలంలో వెల్లడించారు.

## ఏపీలో కూటమి ఏర్పడ్డాక ఈసీ వైఖరి మారింది: సజ్జల ఫైర్



తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. ఏపీలో కూటమి ఏర్పడ్డాక ఈసీ వైఖరి మారిందని ఆరోపించారు. ఈసీకి కూడా చంద్రబాబు వైరస్ సోకినట్టుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు, అతడి మనుషులు చెప్పినట్టుగానే ఈసీ నడుచుకుంటోందని అన్నారు. అంపైర్ లా వ్యవహరించాల్సిన ఈసీ కక్ష సాధింపు ధోరణిలో వెళుతోందని విమర్శించారు. పోలింగ్ కేంద్రం నుంచి పిన్నెల్లి వీడియో ఎలా బయటికి వచ్చిందని సజ్జల ప్రశ్నించారు. మరి అదే సమయంలో టీడీపీ నేతలు ఈవీఎంలు ధ్వంసం చేసిన వీడియోలు ఎందుకు బయటికి రాలేదని నిలదీశారు. ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించేట్టయితే, రాష్ట్రంలో ఈవీఎం డ్యామేజి ఘటనలు ఎక్కడెక్కడ జరిగాయో అవన్నీ బయటపెట్టాలని అన్నారు. ఆయా ఘటనలకు ముందు, వెనుక, పోలింగ్ బూత్ పరిసరాల్లో కూడా ఏం జరిగిందో బయటికి రావాల్సిన అవసరం ఉందని సజ్జల స్పష్టం చేశారు. బాధితులమని చెప్పుకుంటున్న టీడీపీ ఎందుకు రీపోలింగ్ అడగడంలేదని ప్రశ్నించారు. అడ్డంగా రిగ్గింగ్ చేసుకున్నారు కాబట్టే టీడీపీ వాళ్లు రీపోలింగ్ అడగడంలేదని, దానివల్ల దెబ్బతిన్నారు కాబట్టి మా వాళ్లు అడుగుతున్నారు అని సజ్జల పేర్కొన్నారు. ఇప్పుడు సీఎస్ ను తొలగించాలంటూ టీడీపీ కుట్రలు చేస్తోందని సజ్జల మండిపడ్డారు.



## కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువతను కాపాడండి

**::: సీఎస్‌కు చంద్రబాబు లేఖ**

కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట ఎర
పెద్ద సంఖ్యలో కాంబోడియా వెళ్లిన తెలుగు యువకులు
వారితో బలవంతంగా సైబర్ నేరాలు చేయించిన ముఠాలు
రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలన్న చంద్రబాబు

కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట మోసపోయిన తెలుగు యువతతో కాంబోడియాలో బలవంతంగా సైబర్ నేరాలు చేయిస్తున్న వైనం ఇటీవల తీవ్ర కలకలం రేపింది. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి స్పందించారు. ఈ అంశంపై ఏపీ సీఎస్ జవహర్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) అంశంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రానికి చెందిన వందలాది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులుపడుతున్నారని వివరించారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను కాపాడి వారిని రాష్ట్రానికి తీసుకురావాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఉపాధి అవకాశాల పేరిట వారిని ఏజెంట్లు మోసం చేశారని, ఎన్ఐఏ విచారణలో ఈ కుంభకోణం బట్టబయలైందని తెలిపారు. కానీ, బాధితులను కాంబోడియా నుంచి రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.





## ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన మండల అధ్యక్షుడు తాత గణేష్

### పట్టభద్రుల ఎలక్షన్లలో ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓట్లు వేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్న మండల అధ్యక్షుడు వైస్ ఎంపీపీ తాతా గణేష్

జన సముద్రం న్యూస్ మే 28 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాలో పట్టభద్రుల ఎలక్షన్ల కోసం ఎలుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కష్టపడి పనిచేసిన బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్న మండల అధ్యక్షుడు వైస్ ఎంపీపీ తాత గణేష్ మాట్లాడుతూ ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాలోని పట్టభద్రులు తమ ఓటుతో ఏ నుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించబోతున్నారని మొదటి ప్రాధాన్యత ఓటును మూడో నెంబర్ పై ఒకటి వేసి వారి సఖ్యతను చాటుకున్నారని ధన్యవాదాలు తెలియజేశారు ఏనుగుల రాకేష్ రెడ్డి గెలవబోతున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ గ్రామ అధ్యక్షుడు రావూరి శరత్ బూతు అధ్యక్షులు దాసరి రాము మాజీ సర్పంచ్ మమతా రాజేష్ సింగారం మాజీ సర్పంచ్ బానోత్ శ్రీను వినోద్ బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



## ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎన్టీఆర్ అభిమానులు

### తెలంగాణలో టిడిపి కనుమరుగైపోతున్న ఎన్టీఆర్ పై అభిమానం కనుమరుగైపోలేదు అంటున్న ఎన్టీఆర్ అభిమానులు



జనసముద్రం న్యూస్ మే 28. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి గ్రామంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణలో టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ పై అభిమానంతో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రావూరి శరత్ బి ఆర్ఎస్ పార్టీ బూత్ అధ్యక్షులు దాసరి రాము రైతు సమన్వయ కమిటీ సభ్యులు రాయల రాజేష్ మాజీ సర్పంచ్ మమత రాజేష్ బండి కృష్ణ రావూరి గోపి బండి శ్రీను రాయల సీతారామయ్య దాసరి శ్రీను మరియు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల కోసం పని చేసే నాయకుడిని అంటే ఊరుకునేదే లేదు..ఇమ్మడి దయాకర్



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మే 28బీ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ గారిని విమర్శిస్తే ఎంతటి వారైనా ఊరుకునే ప్రసక్తే లేదు అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ అన్నారు.హుజరాబాద్ నియోజకవర్గంలో జమ్మికుంట లో జరిగిన ప్రెస్ మీట్ కు బల్మూర్ వెంకట్ గారికి ఎలాంటి సంబంధం లేకున్నా కొంతమంది నాయకులు తనపై ఆరోపణలచేయడము సరి కాదు. 2021 ఉప ఎన్నికల్లో హుజరాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అనుబంధం ఎన్నో గ్రామాలు తిరిగి విద్యా వైద్యము మరణించిన కుటుంబాలను పరామర్శించడ సహాయం చేసి హుజురాబాద్ ప్రాంత ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ గారు. అలాంటి నాయకుని పైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ అన్నారు.



## కడెం ప్రాజెక్టులో పడి యువకుడు మృతి

ఖానాపూర్ మే 28కడెం ప్రాజెక్టు మరమ్మత్తుల పని కొరకై వచ్చిన మాధవ్ అనే యువకుడు అనుకోకుండా కడెం ప్రాజెక్టులో స్నానానికి వెళ్లి గల్లంతు అయి మృతి చెందాడు కాంట్రాక్టర్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో పనికి వచ్చిన మాధవ్ బైంసా మండలం మంగ్రీ దీంతో కడెం పోలీసులు స్థానికులు మాధవ్ మృతదేహాన్ని వెలికి తీశారు

# తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన తెలుగు దిగ్గజం స్వర్గీయ ఎన్టిఆర్‌కు భారతరత్న ఇచ్చి సత్కరించండి

### కేంద్ర ప్రభుత్వానికి ఎన్టీఆర్ అభిమానుల విజ్ఞప్తి.





జన సముద్రం మే 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.తెలుగు కళాభిమానుల ఆరాధ్య నటుడు తెలుగు ప్రజల ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం .సంక్షేమ పథకాల సృష్టికర్త పేదప్రజల పెన్నిధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 101 వ జన్మదినోత్సవం సందర్భంగా భద్రాచలం లో ఆ మహనీయుని విగ్రహానికి ఎన్టీఆర్ అభిమాన సంఘాలు పూలమాలలువేసి ఘన నివాళులు సమర్పించారు.ఆ మహానేత మన దేశానికి ఉభయ తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగాఎన్టీఆర్ అభిమాన సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక వెనుకబడిన వర్గాలు, బడుగు బలహీన వర్గాల వారు , విద్యావంతులు యువకులు ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి ఈ వర్గాలు చట్టసభలలో మరియు స్థానిక సంస్థలలో ఈవర్గాలు అధిక సంఖ్యలో ఉన్నత పదవులు పొందుటకు కారణభూతుడైన మహానేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ ఎన్టీ రామారావు ప్రజలకు చేసిన సేవల ను కీర్తిస్తూ, ఆ మహానేతకు భారత అత్యున్నత గౌరవ పురస్కారమైన ..భారతరత్న.. బిరుదునిచ్చి సత్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి భారత ప్రధాని శ్రీ మోడీ గారికి విజ్ఞప్తి చేశారు.భారత అభివృద్ధి ప్రదాత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ పివి నరసింహారావు గారిని భారతరత్న తో సత్కరించిన విధంగానే తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ఇనుమడింపజేసిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారి కి భారతరత్న ఇచ్చి సత్కరించాలని ఇలా చేసినట్లయితే ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలను గౌరవిం చిన ఘనత, గౌరవం ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జీ కి దక్కుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. కావున కేంద్ర ప్రభుత్వం స్వర్గీయ ఎన్టీఆర్కు భారతరత్న ఇచ్చి సత్కరించాలని ప్రజలు కోరుతున్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతికానుకగా ఏపీ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీకి కానుకగా అధికారం అప్పగిస్తున్నారని అభిమానులు పేర్కొంటున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్



దామరచర్ల మండలం.మే 28.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని దామరచర్ల ఎంపీడీవో కి 15 రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది.అనంతరం సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్లు కు గత ఆరు ఏడు నెలల వేతనాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వారికి రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితి ఉన్నందున వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మరియు గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి ఒకటవ పిఆర్సి లో ప్రకటించిన 30 పర్సెంట్ వేతనాలు గ్రామపంచాయతీ సిబ్బంది కి అమలు చేయాలని రెండో పి ఆర్ సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకొని జీవో నెంబర్ 51 సవరించాలని అన్నారు,మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలన్నిటిని యధావిధిగా కొనసాగించాలి,విధి నిర్వహణలో ప్రమాదం జరిగినప్పుడు సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే దీన్ని పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలి,ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాల సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి,సహజ మరణానికి ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయలు పెంచాలి,2011 జనాభా ప్రకారం కాకుండా అవసరం ప్రతిపాదికంగా కార్మికుల్ని తీసుకోవాలి,ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలి,గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ ప్రమాదంలో మరణించిన కార్మికుని దాన సంస్కాలకు 10,000 కాకుండా కనీసం 20,000 ఆర్థిక సాయం అందించాలి,ఎనిమిది గంటల పని విధానాన్ని వారాంతపు సెలవులు పండుగ సెలవులు జాతీయ అంతర్జాతీయ స్థలంలో దినాలను అమలు చేయాలి,వయసు మీద సాకుతో కార్మికులను మార్చేస్తే ఆ కుటుంబంలోని ఒకరిని ఉద్యోగం కల్పించాలి,రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇవ్వాలి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మండల నాయకులు వాడపల్లి శ్రీరాములు,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మరియు గ్రామ పంచాయతీ జిల్లా నాయకులు ఎస్.కె జహీర్,గ్రామ పంచాయతీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి ఏ సైదులు,బంటు నాగయ్య,నాగమల్లయ్య,మేరమ్మ,జూలమ్మ మరియు గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# అధికారుల తీరు మారేది ఎప్పుడు భూ కబ్జాలు ఆగేది ఏప్పుడు





ఎల్కతుర్తి మే 28 జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి గ్రామ శివారు సర్వేనెంబర్ 774 లోగజాలు కాదు గుంటలు కాదు ఏకంగా 7 ఎకరాల.14 గుంటలుభూ నెంబర్ పుట్టుక నుండి 2013 వరకు ప్రభుత్వ భూమిగా 2014 నుండి పట్టా భూమిగా నమోదు..2014లో కబ్జా చేయబడిన ప్రభుత్వ భూమికి రైతుబంధుఎన్ని వినతి పత్రములు ఇచ్చిన కదలని రెవెన్యూ యంత్రాంగం అధికారులు. .కంప్యూటర్ లేని కాలంలోనే ఎకరాలల్లో కబ్జా చేసిన బుచ్చిరెడ్డి అతను ఎంచుకున్న సర్వే నెంబరే అతని భూమి అతని కాలం పోయింది అనుకునే క్రమంలోనే తన కబ్జా వారసత్వం కొనసాగుతూనే ఉంది...వివరాల్లోకి వెళితే హుస్నాబాద్ నియోజకవర్గ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం ఎల్కతుర్తి సిద్దిపేట నేషనల్ హైవేకు అనుకొని ఉన్నటువంటి ఎల్కతుర్తి గ్రామ శివారు సర్వేనెంబర్ 774లో బుచ్చిరెడ్డి అహంలో ఆక్రమించుకున్న భూమి కాకుండా అదే సర్వే నెంబర్లు ఏడెకరాల 14 గుంటలు కబ్జా చేసిన బుచ్చిరెడ్డి మనవరాలు అంటూ ఎల్కతుర్తి గ్రామ ప్రజల ఆరోపణ.. భూ నెంబర్ పుట్టుక నుండి 2013 వరకు ప్రభుత్వ భూమిగా కొనసాగి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 సంవత్సరంలో గత ప్రభుత్వం తెచ్చినటువంటి ధరణిని ఆసరాగా చేసుకుని ప్రభుత్వ అధికారులకు ఏరా వేసి పట్టా భూమిగా నమోదు చేసుకొని రాజమేలుతున్నారు బుచ్చిరెడ్డి వారసులు.. నేషనల్ హైవే కు ఆనుకొని ఉన్న ఈ ప్రభుత్వ భూమి ప్రస్తుత మార్కెట్లో ఏడెకరాల 14 గంటల విలువ సుమారు 20 నుంచి 25 కోట్ల వరకు పలుకుతుంది అని అంచనా కొంతమంది భూ పోరాట నాయకులు ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారి నుండి కబ్జా చేయబడిన భూమిని తొలగించి ప్రభుత్వ భూమి పట్ట భూమికి మధ్యల హద్దులు ఏర్పాటు చేయాలని భూ పోరాట నాయకులు నిరుపేద కుటుంబాలకు గుడిసెలు వేయడానికి ప్రయత్నించగా ప్రభుత్వ అధికారులు పోలీసు యంత్రాంగాన్ని పంపించి గుడిసేవాసులను యంత్రాలు సాయంతో తొలగించారు 774 సర్వే నెంబర్లు 2013 వరకు ప్రభుత్వ భూమిగా ఉన్న ఏడెకరాల 14 గుంటలు 2014 తర్వాత పట్టా భూమిగా ఎలా నమోదయిందని వారి ఆరోపణ.. అదే నిరుపేద గుడిసె వాసులు రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారి పైన చర్యలు తీసుకొని నిరుపేద కుటుంబాలకు గుడిసెలు వేసుకునే విధంగా కృషి చేయాలని వినతి పత్రములు ప్రభుత్వ రెవెన్యూ అధికారులకు అందించగా ప్రభుత్వ భూమి పట్ట భూమి మధ్యలో ఉన్నటువంటి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వగా కొద్ది కాలం పాటు విరమించుకున్నారు నిరుపేద గుడిసె వాసులు.. ఎండకాల సమయంలో హద్దులు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వాధికారులు మాట ఇవ్వగా కొన్ని రోజుల తర్వాత ఇట్టి సర్వేనెంబర్ హద్దులు ఎందుకు పరిష్కరించలేకపోతున్నారని ప్రభుత్వ అధికారులను నిరుపేద గుడిసె వాసులు ప్రశ్నించగా ఏదో సాకుతో పని ఉంది త్వరలో పరిష్కరిస్తామంటూ దాటి వేస్తున్నారు అని ఇంతకీ ప్రభుత్వ రెవెన్యూ అధికారులు కబ్జా చేయబడిన వారికి సహకరిస్తున్నార లేక లంచం తీసుకున్నందుకే అధికారులు ఎటు తేల్చుకోలేకపోతున్నారా అంటూ ప్రజల యొక్క అనుమానం? ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న ఏ నాయకుని ఎంతటి వారినైనా వదిలేది లేదు అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందని విశ్వాస వ్యక్తం చేస్తూ కోటి ఆశలతో ఎదురుచూస్తున్న భూ పోరాట నిరుపేద గుడిసేవాసులు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వారి యంత్రాంగం కదిలి వర్షాకాలం ప్రారంభం కాకముందే పట్టా భూమి ప్రభుత్వ భూమి మధ్య హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతున్నరు గుడిసేవాసులు.. ఇన్ని ఎకరాలలో కబ్జా జరిగిన రెవెన్యూ యంత్రాంగం కదిలేనా లేక మౌనంగా ఉండేనా? వేచి చూడాల్సిన అంశం... మిగతా వివరాలు పూర్తి ఆధారాలతో త్వరలో.



## ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు

దామరచర్ల మండలం.మే 28.(జనసముద్రం న్యూస్):మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు,అనంతరం వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలుగుతేజం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు వారి నటనతో తెలుగు ప్రజల హృదయాలు గెలుచుకున్నారు,వారి పరిపాలనలో తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని పెంచిన గొప్ప మహోన్నతమైన నాయకుడు అలాంటి నాయకుడిని ఆదర్శంగా తీసుకొని మనమంతా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,మరియు బిఎల్ఆర్ పాల్గొన్నారు.



## మరణించిన ఏఆర్ఎస్ఐ కుటుంబానికి భద్రత చెక్కును అందించిన కమిషనర్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ మే 28:రాచకొండ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తూ 2023 నవంబర్ నెలలో ప్రమాదవశాత్తూ మరణించిన ఏఆర్ఎస్ఐ ఫైజల్ అలీ కుటుంబ సభ్యులకు కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ ఏడు లక్షల తొంభై వేల రూపాయల భద్రత చెక్కును అందించారు. పెన్షన్ మరియు ఇతర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## రైతులు నకిలీ విత్తనాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన సదస్సు

ఎల్కతుర్తి మే 28 జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం లోని జగన్నాధపూర్ కోతుల నడుమ గ్రామంలో వ్యవసాయ శాఖ ఏఈఓ తిరుపతి మాట్లాడుతూఫర్టిలైజర్ షాపులద్వారా రైతులు విత్తన కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, దీనిలో భాగంగా ఏఈఓ తిరుపతి మాట్లా దుతూ రైతులు పత్తి మరియు ఇతర పంటలకు సంబంధించిన విత్తనాలు కొనేటప్పుడు సీల్డ్ ప్యాకెట్ లో ఉన్న విత్తనాలు మాత్రమే కొనాలి అని, విడిగా లేదా తెల్ల బట్టలు ఉన్న విత్తనాలు కొనకూడదు అని, లైసెన్స్ గల డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనాలని, విత్తనం కొన్నప్పుడు రసీదు తప్పకుండా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ మీద మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ మరియు తేదీ మరియు ఎక్స్పైరీ డేట్ లను ఇష్టంగా చెక్ చేసుకోవాలని సూచించారు, అదేవిధంగా విత్తన రిసిప్ట మరియు విత్తనం యొక్క కవర్ను పంట కాలు పూర్తి అయ్యేవరకు రైతులు భద్రంగా దాచుకోవాలని వివరించారు, బిజీ త్రీ విత్తనాలు లేదా %ఎ. ౧%.కాటన్ పంట సాగు చేయకూడదని వివరించారు, ఈ కార్యక్రమంలో జగన్నాధపురం, కోతుల నడుమ రైతులు కెవికె రైతు అవగాహన లీడర్స్ రఘు రావుల కవిత రైతు సోదరులు పాల్గొన్నారు


## అప్పుల బాధతో యువరైతు ఉరి వేసుకుని ఆత్మహత్య



ఎల్కతుర్తి మే 28 జనసముద్రం న్యూస్ జన సముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిమండలంలోని గోపాలపురం గ్రామంలో పెండ్యాల నాగరాజు వయసు 36 యువరైతు అప్పుల బాధతో వ్యవసాయ బావి వద్ద ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగినది ఇతనికి ఇద్దరు కూతుర్లు వయసు 5 లోపు వారే కావున మృతుని కుటుంబాల ఫిర్యాదు మేరకు ఎల్కతుర్తి పోలీసులు దర్యాప్తు జరుపుతామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించాడుమృతుని బంధువులు గ్రామస్తులు శోకసముద్రంలో మునిగారు



## బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు 2024 సెలక్షన్ లెటర్ అందుకున్న దాసరి రుణాదేవి




జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:28 దేవర కొండ పట్టణంలోని హనుమాన్ నగర్ చెందిన దాసరి రుణాదేవి షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహం, సంక్షేమ అధికారి, ఈమె సేవలు గతం 20 సంవత్సరాలగా ప్రభుత్వ ఉద్యోగి గా ఉండి ప్రభుత్వపరంగా ప్రజాసేవలో పేద విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల విద్యార్థి, విద్యార్థులకు తనవంతుగా నిస్వార్థంతో సేవ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం కంటే ముందు పీఏపల్లి మండలం, రాంపురం గ్రామ సర్పంచిగా ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారు.హాస్టల్ వార్డెన్ గా ప్రజాసేవలో ముందుండి సేవలంది సు _న్నారు. టీఎన్జీవో ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తు తం టీఎన్జీవో డివిజన్ అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఇటు టీఎన్జీవోస్ అధ్యక్షురాలుగా నిత్యం ప్రజల సమస్యపై పోరాటం చేసినందుకుగాను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ మరియు నల్లగొండ జిల్లా సెలెక్టెడ్ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అవార్డును ఎన్నిక చేశారు. ఎన్నిక చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును హైదరాబాద్లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేల నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని దాసరి రుణాదేవి తెలిపారు.



## సెయింట్ మేరీ స్కూల్ సందర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

### కోలాటల నృత్యాలతో ఘన స్వాగతం పలికిన సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:28దేవరకొండ పట్టణంలో సెయింట్ మేరీ హై స్కూల్ లో బల్ల నక్షత్రం మేడం గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2023-24 వ విద్య సంవత్సరం లొ పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, స్కూల్ అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టా మరియు మెమెంటో లను అందజేసి విద్యార్థిని, విద్యార్థులను అభినందించి, భవిషత్తు లొ ఇంకా బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయి లో ఉండాలని ఆకాంక్షిచిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్అనంతరం ఎమ్మెల్యే ని పాఠశాల బృందం వారు శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము మండల ఎంపీపీ బిక్కు నాయక్ , ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 19 వ వార్షికోత్సవ మహోత్సవము



తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ మే - 28తొర్రూర్ మండలంలోని స్థానిక మాతా శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఏకోనవింశ 19 వ వార్షికోత్సవ మహోత్సవము సందర్భంగా ఆలయంలో స్వామివారికి సుప్రభాత సేవ మూలవిరాట్లకు పంచామృత అభిషేకాలు గణాధిపతి పూజ పుణ్యాహవాచనము ప్రధాన కలశ స్థాపన బ్రహ్మ పీఠ పంచ బ్రహ్మ దేవత ఆవాహనములు గాయత్రీ మొదలగు సకల దేవతల హెూమాలు పూర్ణాహుతి మరియు మాతా శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శాంతి కల్యాణము మహా నైవేద్యము మంత్రపుష్ప తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనము మంగళహారతులతో వైభవోపేతంగా స్వామివారికి బ్రహ్మశ్రీ విశ్వప్రకాశాచార్యులు వారి శిష్య బృందము మరియు ఆలయ ప్రధానఅర్చకులు రామగిరి విక్రమ్ శర్మ రాగి భాస్కరాచార్యులచే పూజా కార్యక్రమాలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో స్వామివారి కల్యాణానికి తంగెళ్ళపల్లి పూర్ణాచారి కళ్యాణి దంపతులు పుస్తే మట్టెలు మరియు భక్తుల సహకారంతో ప్రసాద వితరణ మహాఅన్న ప్రసాద వితరణ జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన బొల్లోజు రత్నమాచారి సత్యవతి దంపతులకు మరియు శాశ్వత నిధి సభ్యులకు ఆలయ శాశ్వత నిర్వహణనిధి కమిటీ శాలువాతో మెమొంటోలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహన శాశ్వత నిధి కమిటీ సభ్యులు అధ్యక్షులు కల్లూరి నాగేంద్రా చారి గారు కార్యదర్శి తంగేళ్లపల్లి పూర్ణాచారి గారు కోశాధికారి అలుగోజు చంద్రశేఖరా చారి గారు ఉపాధ్యక్షులు బోగోజు సదానందా చారి గారు పబ్బోజు వెంకటాచారి గారు సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారి గారు రాగి శ్రీనివాసాచారి గారు గజ్జెల వెంకటేశ్వర్లు గారు విశ్వబ్రాహ్మణ పట్టణ అధ్యక్షులు కల్లూరి కుశాలు గారు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నోజు విజయకుమార్ గారు రాగి వీరభద్రా చారి గారు కల్లూరి శ్రీనివాసా చారి గారు పూసాల భాస్కరాచారి గారు ముత్తోజు సత్యనారాయణ గారు దేవరకొండ కృష్ణ ప్రసాద్ గారు కాసోజు శ్రీనివాస్ గారు మేడవరపు సోమేశ్వర్ గారు కల్లూరి ప్రకాష్ గారు దేవరకొండ విజయభాస్కర్ గారు కల్లూరు రాధాకృష్ణ గారు అక్కేర సుధాకరాచారి గారు రుద్రోజు వీర బ్రహ్మచారి గారు రామగిరి భాస్కరాచారి గారు మరియు వార్షికోత్సవ సందర్భంగా మాతా శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఉత్సవాల కమిటీ మహిళా కమిటీ ని కూడా ఎన్నుకోవడం అధ్యక్షులు శ్రీమతి ఇటికేల విజయలక్ష్మి గారు కార్యదర్శి సిరికొండ సరస్వతి గారు కోశాధికారి కల్లూరి కళావతి గారు ఉపాధ్యక్షులు కల్లూరి స్వరూప గారు కల్లూరి నాగమణి గారు కల్లూరి కళావతి గారు బోగోజు జయ రేఖగారు తంగళ్ళపల్లి కళ్యాణి గారు సహాయ కార్యదర్శులు పెండోట ఉమారాణి గారు ఇటికేల రజిత గారు మరియు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది

## మధిర టీ డీ పీ పట్టణ అధ్యక్షులు శ్రీ మల్లాది హనమంతరావు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 101 వ జయంతి ఉత్సవాలు







జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 28, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులైన స్వర్గీయ దివంగత శ్రీ నందమూరి తారక రామారావు గారి 101వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ గారికి నివాళులర్పిస్తూ మధిర పట్టణ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ మల్లాది హనుమంతరావు గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.నందమూరి తారక రామారావు గారికి మానసిక దివ్యాంగ పిల్లల తరఫున నివాళులర్పిస్తూ వారి పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరుపున దేవుని ప్రార్థిస్తున్నాము.ఈ అన్న వితరణ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు గారు , మధిర పట్టణ సీనియర్ నాయకులు గడ్డం రమేష్ గారు, మేడ వెంకటేశ్వరరావు గారు, అనుమూలి సతీష్ గారు, పాశం రామనాథం గారు, దేవ బత్తిని వెంకట్ గార్లు పాల్గొన్నారు. స్వర్గీయ దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు గారి 101వ జయంతి ఉత్సవాలు జరుపుతూ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు హనుమంతరావు గారికి చేకూరి శేఖర్ బాబు గారికి గడ్డం రమేష్ గారికి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవా మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423



## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది పది సంవత్సరాల ఉత్సవాలు

జనసముద్రం న్యూస్, హుస్నాబాద్ మే 28:జూన్ 2/ 2024 రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ప్రాంగణంలో సాహూ మార్ఫ్ పూలే అంబేద్కర్ గార్ల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజనుల అసంఘటిత కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ సంక్షేమ మండలి వికలాంగుల సంక్షేమ మండలి కళాకారుల ఐక్యవేదిక మహిళా సంక్షేమ మండలి హమాలి కార్మిక సంఘం పెయింటర్ కార్మిక సంఘం దళిత సంఘాలు ప్రజా సంఘాలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్య వేదికలో ఎల్కతుర్తి మండలంలో ప్రతి వారికి ఇదే మా ఆహ్వానంగా తీసుకొని ప్రతి వారు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పూలమాల తో ప్రారంభ కార్యక్రమం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ గారు తెలంగాణ తెచ్చిన ఉద్యమ బహుజన నాయకులు పొన్నం ప్రభాకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాం మీ విశ్వస పాత్రులు. రేణిగుంట్ల సాంబయ్య భవన నిర్మాణ సంక్షేమ అధ్యక్షులు, శనిరపు వెంకటేష్, అంబాల సంతోష్ వికలాంగుల సంక్షేమ కన్వీనర్, ల రాజేందర్, బొక్క రాజు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎర్ర ప్రకాష్ సామాజిక కార్యకర్త,.



## స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:28 దేవరకొండ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 101వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం లో నెరెడుగొమ్ము మండల అధ్యక్షుడు కోతి అమరేందర్ రెడ్డి, దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీను, పి. ఏ.పల్లి మండల అధ్యక్షుడు సీత సీతారాములు యాదవ్, చందంపేట మండల అధ్యక్షుడు చిలుకూరి బ్రమ్మాచారి , చింతల వాసు,ఎన్టీఆర్ అభిమానులు గాజుల మురళీ,దొడ్డి శ్రీను,గార్లపాటి కృష్ణ, నీల సుమన్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు జార్పుల జగన్,పురుషోత్తం నాయక్,సత్యం , జి.యాదయ్య , ఎన్ ఎన్ చారీ తదితరులు పాల్గొన్నారు...



## యువతకు క్రికెట్ కిట్లు అందజేసిన మాజీ సర్పంచ్ బానోత్ మహేష్ బాబు

### -గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి:మహేష్ బాబు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.28, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రావిపహాడ్ తండాలో గ్రామీణ స్థాయిలో యువకులు క్రీడల పట్ల ఆసక్తి కనబర్చి జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీల్లో కనబర్చాలని రావిపహాడ్ తండా గ్రామ మాజీ సర్పంచ్ బానోత్ మహేష్ బాబు అన్నారు.మంగళవారం గ్రామ యువకులకు క్రికెట్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి జిల్లాకి, గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు.యువతకు తన సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు

ధర్మపురి జన సముద్రం న్యూస్: ధర్మపురి నియోజకవర్గకేంద్రం లోని నంది చౌక్ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను మంగళ వారం రోజున టి డి పి సీనియర్ నాయకులు డాక్టర్ వుప్పుల రామకిష్టయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుతేజం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు నటనతో తెలుగు ప్రజల హృదయాలు గెలుచుకున్నారని, ఆయన పరిపాలనలో తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని పెంచిన గొప్ప మహెూన్నతమైన నాయకుడని కొనియాడారు అలాంటి నాయకుడిని ఆదర్శంగా తీసుకొని మనమంతా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు . ఈకార్యక్రమంలో గుండారపు శేఖర్, తీర్మాందాస్ శ్రీనివాస్, దూడ గంగారాం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ట్రాన్స్‌ఫార్మర్ల చోరీని అరికట్టే విధంగా అడుగులు

జనసముద్రం న్యూస్, హుస్నాబాద్ మే 28:హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలో వరుసగా ట్రాన్స్‌ఫార్మర్ల రాగి తీగ చోరీ భారీగా జరగడం వల్ల దొంగతనాలను అరికట్టే విధంగా రైతులకు ఎల్కతుర్తి మండల గ్రామ పంచాయితీ వ్యవసాయ వినియోగదారులకు తెలియజేయునది.ఏమనగా..గత కొద్దికాలంగా విద్యుత్ నియంత్రికలు అందులోని రాగి తీగ దొంగ తనానికి గురి అవుతుంది. వ్యవసాయానికి నీరు అంది%శీ%చె ట్రాన్స్‌ఫార్మర్లు చోరీలకు గురికాకుండా మరియు విద్యుత్ సంస్థకు ఆర్థిక నష్టం కలుగకుండ రైతు సోదరులు స్వచ్ఛందంగా బాగస్వాములు కాగలరు.అనుమానస్పదంగా పొలాల వద్ద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కానీ ఏవరైనా ఉంటె వారిని విచారించగలరు.లేద పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. ఇలా చేయడం వల్ల విద్యుత్ నియంత్రికలు దొంగల పాలు కాకుండా మరియు వ్యవసాయానికి ఇబ్బంది కలుగకుండా చూసుకోగలరు. ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ వలన రైతులు పండించే పంటలకు సాకాలంలో కరెంటు లేకపోవడం వలన భారీగా పంట నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులు సహకరించగలరని ఎల్కతుర్తి మండల విద్యుత్ శాఖ ఏ ఈ తెలపడం జరిగింది.



## పుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న భక్తులు



జన సముద్రం మే 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. దివ్య క్షేత్రమైన భద్రాచల పుణ్యక్షేత్రానికి ప్రతినిత్యం వేలాది మంది భక్తులు సీతారామ చంద్ర స్వామివారి దర్శనం కోసం భద్రాచలం వస్తుంటారు. భద్రాద్రి కి వచ్చిన భక్తులలో అధిక శాతం ఇక్కడ ప్రవహిస్తున్న పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తారు.గోదావరి స్నాన ఘట్టాల వద్దకు వచ్చిన భక్తులకు కాల కృత్యములు తీర్చుకొనుటకు మరుగుదొడ్లు లేక భక్తులు ముఖ్యంగా మహిళా భక్తులు పలు ఇబ్బందులు పడుతున్నారు. స్నాన ఘట్టాల సమీపంలో స్త్రీలు దుస్తులు మార్చుకునే గదులు లేక మహిళా భక్తులు ఆవేదన చెందుతున్నారు. తెలంగాణ అయోధ్యగా భావిం చే భద్రాద్రిలో భక్తులకు కనీస అవసరాలైన మరుగుదొడ్లు, బట్టలు మార్చుకునే వీలు లేకపోవడంతో పుణ్య స్నానాలు ఆచరించుటకు గోదావరి స్నాన ఘట్టాల వద్దకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.భద్రాచలం ఐటిసి సహకారంతో నిర్మాణం చేపట్టిన మరుగు దొడ్లు , మహిళలు బట్టలు మార్చుకునే గదులు ఇంకా పూర్తి కాకపోవడంతో ముఖ్యంగా మహిళా భక్తులకు ఇబ్బందులు అధికంగా ఉన్నవి.అధికారులు వెంటనే స్పందించి మరుగుదొడ్లు త్వరితగతిన పూర్తిచేసి భక్తుల ఇబ్బందులు తొలగించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## గురుకుల కళాశాల అడ్మిషన్లకు ఈనెల 31 చివరి తేదీ



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 మే కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల కుమారస్వామి. కరీంనగర్ జిల్లాలోనిహుజురాబాద్ నియోజకవర్గం లో గల జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలోని జమ్మికుంట సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం (బాలురు)లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బత్తుల కుమారస్వామి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.స్థానిక పాఠశాల, కళాశాల ఆవరణలో ఆయన మాట్లాడుతూ పూర్తి వివరాలు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా మిగిలిన సీట్లకు ఆన్లైన్ ద్వారా సాంఘిక సంక్షేమ గురుకులాల్లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు.ఆసక్తి కలవారు ఎంపీసీ, బైపిసి గ్రూపులకు దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.రూ: 100 చెల్లించి మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈనెల 31 చివరి తేదీ అని తెలిపారు. 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను జూన్ 1వ తేదీ నుండి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పాఠ్యాంశాల తరగతులు ప్రారంభం కానున్నాయని ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించి కళాశాలకు పంపించాలని కోరారు.



## జన్నారం మండల బి.సి సంఘం మండల ఉపాధ్యక్షులుగా గూడ అశోక్ నియామకం

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండల బిసి కుల ఉద్యమ పోరాట సంఘం మండల ఉపాధ్యక్షులుగా గూడా అశోక్ ఏకగ్రీవంగా మండల అధ్యక్షులు కానిగంటి లక్ష్మణ్ వర్మ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గూడా అశోక్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో జన్నారం మండలం బిసి సంఘం మండల ఉపాధ్యక్షులుగా నియమించినందుకు మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. బీసీ కుల హక్కుల కోసం తన వంతుగా పోరడుతానని బీసీ కులాల ఉన్నతికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య కో కన్వీనర్ కడార్ల నరసయ్య మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ , మండల ప్రచార కార్యదర్శి వడ్నాల మల్లేష్ , మండల బీసీ సంఘం నాయకులు పేరం మహేందర్ , తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లో ప్రబలిస్తున్న పారిశుధ్యం

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం.**

**6నెలల తరబడి దోమల మందులేకపాయే. మురికి కాలువలు. తీయకపాయే**

**పొద్దు.. గూకితే దోమల... మోత**

**తెల్లారితేప్రజల చేతుల వాత.**



తుంగతుర్తి ప్రతినిధి మే 28 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వాలు మారుతున్న... అధికారులు వస్తూపోతున్న తుంగతుర్తి మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా మారడంతో ఒక ప్రక్క అధికారుల నిర్లక్ష్యం మరొక ప్రక్క నిధుల కొరతతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తూ అభివృద్ధి సాధించవలసి ఉండగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో శాఖకు నిధులు మంజూరు చేయకపోవడంతో అధికారులు చేసేది ఏమి లేక నిట్టూర్పు చెందుతున్నారు. పట్టణములో మెయిన్ రోడ్డు తో పాటు సాక్షాత్తు ఎంపీడీవో కార్యాలయం ప్రక్క వీధి నుండి వెంపటికి వెళ్లే మార్గము లోని కుడివైపు డబ్బాల ప్రాంతంలోని, మురికి కాలువ పూర్తిగా నిండి, చెడువాసన వెదజల్లుతూ దోమల వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పలు వీధుల్లో మురికి కాలువల పరిస్థితి దయనీయంగా మారింది. రాత్రి వేళలో దోమలతో ఇబ్బందులు గురవుతున్నట్లు పలువురు మహిళలు ముచ్చటిస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది కనీసం రెండు పర్యాయాలు దోమల పిచికారి చేయవలసి ఉండగా, అది కూడా ఆరు నెలలుగా మారింది అనడంలో సందేహం లేదు. గ్రామపంచాయతీకి ప్రస్తుతం సంత వేలం డబ్బులు వస్తున్నప్పటికీ, అభివృద్ధి మాత్రం శూన్యంగా మారిందని పరుగులు రాజకీయ నాయకులు విమర్శిస్తున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి, గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు విడుదల చేస్తూ అభివృద్ధికి కృషి చేయాలని రాజకీయ నాయకులు ప్రజలు ,కోరుతున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి




జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:28 గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని ఏఐటియుసి దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నూనె రామస్వామి పల్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలో ఆరు నెలలు 11 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని గ్రామపంచాయతీ ఖాతాలో ఉన్న డబ్బులు అన్ని అధికారులు సర్పంచులు కాజేశారని పనిచేస్తున్నటువంటి కార్మికులకు జీతాలు ఇవ్వకుండా వారిని ఇబ్బంది గురి చేస్తున్నారని ఇచ్చే తక్కువ వేతనాలు అయినా సకాలంలో ఇవ్వకపోవడం వల్ల వారి కుటుంబాలు రోజువారి ఖర్చులు వెల్లదీసుకునే పరిస్థితులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని కావున పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానం రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని అదేవిధంగా పంచాయతీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని భారం తగ్గించాలని అధికారుల వేధింపులు ఆపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ,కోశాధికారి జూలూరి వెంకట్రాములు, మండల కార్యదర్శి అలముని మల్లయ్య, జిపి కార్మిక సంఘం మండల కార్యదర్శి జిల్లా వీరయ్య, అధ్యక్షులు పండ్ల అంజమ్మ ,రామావత్ బొజ్జ జవహర్, పర్వతాలు ,భారతి ఎన్ దేవరాజ్ ,కృష్ణయ్య ,వినోద్, వెంకటమ్మ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు

## డీఈవో పై చర్యలు తీసుకోండి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కు ఫిర్యాదు




జనసముద్రం న్యూస్, హుస్నాబాద్ మే 28:పదో తరగతి పేపర్ మూల్యాంకన కేంద్రంలో మొబైల్ ఫోన్ ఉపయోగించారని ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి తిరిగి పునర్ నియామకం లో ఇద్దరు ఉపాధ్యాయులను యధావిధిగా వారి పాఠశాలలకు పోస్టింగ్ ఇచ్చి దళిత ఉపాధ్యాయుడైన పొతరవెన శ్రీనివాసు దళితుడిని తన పూర్వ పాఠశాలకు కాకుండా వీణవంక మండలం జిల్లా పరిషత్ పాఠశాలకు బదిలీ చేసి జిల్లా విద్యాశాఖ అధికారి సామాజిక వివక్షత, దళిత ఉపాధ్యాయుని పట్ల కక్ష సాధింపు ధోరణిని ప్రదర్శించాడని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్ ) కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పరపు సురేష్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. మంకమ్మ తోటలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ తెలంగాణ గారికి ఫిర్యాదు చేసిన లేఖ ను విడుదల చేసి మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ అధికారి దళిత ఉపాధ్యాయుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి తిరిగి పునర్ నియామకం చేపట్టే క్రమంలో అందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తింప చేయాలి కానీ దళిత ఉపాధ్యాయుడి పట్ల పక్షపాత ధోరణిని ప్రదర్శించడం తగదని అన్నారు. డి ఇ ఓ అనుసరిస్తున్న విధానాలు హేయమైనవి అని అన్నారు. ఇలాంటి విద్యాశాఖ అధికారి ఉన్నతమైన స్థానంలో ఉండడం తగదని తక్షణమే తనను సస్పెండ్ చేయాలని కోరారు. పొతరవెన శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయుడిని నగునూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు తిరిగి పోస్టింగ్ ఇవ్వాలని కమిషనర్ గారిని కోరారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా సామాజిక అభ్యుదయ సంఘలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్ నగర కమిటీ సభ్యులు. సుకోసి శ్రీకాంత్, కట్టెకోల రాజు అన్నారు.



## రైతులు నకిలీ విత్తనాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన సదస్సు

ఎల్కతుర్తి మే 28 జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం లోని జగన్నాధపూర్ కోతులనడుమ గ్రామంలో వ్యవసాయ శాఖ ఏఈఓ తిరుపతి మాట్లాడుతూఫర్టిలైజర్ షాపుల ద్వారా రైతులు విత్తన కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, దీనిలో భాగంగా ఏఈఓ తిరుపతి మాట్లాడుతూ రైతులు పత్తి ఇతర పంటలకు సంబంధించిన విత్తనాలు కొనేటప్పుడు సీల్డ్ ప్యాకెట్ లో ఉన్న విత్తనాలు మాత్రమే కొనాలి అని, విడిగా లేదా తెల్ల బట్టలు ఉన్న విత్తనాలు కొనకూడదు అని, లైసెన్స్ గల డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనాలని, విత్తనం కొన్నప్పుడు రసీదు తప్పకుండా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ మీద మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ తేదీ ఎక్స్పైరీ డేట్ లను ఇష్టంగా చెక్ చేసుకోవాలని సూచించారు, అదేవిధంగా విత్తన రిసిప్ట్ విత్తనం యొక్క కవర్ను పంట కాలు పూర్తి అయ్యేవరకు రైతులు భద్రంగా దాచుకోవాలని వివరించారు, బిజీ త్రీ విత్తనాలు లేదా హెచ్ టి కాటన్ పంట సాగు చేయకూడదని వివరించారు, ఈ కార్యక్రమంలో జగన్నాధపురం, కోతుల నడుమ రైతులు కెవికె రైతు అవగాహన లీడర్స్ రఘు రావుల కవిత రైతు సోదరులు పాల్గొన్నారు



## ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి కి రెండు లక్షల విరాళం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మే 28: కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని రామాలయానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావువిరాళం ప్రకటించారు. అపర భద్రాద్రిగా పేరు గాంచిన సీతారామచంద్రస్వామి దేవస్థాన కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రూ.2 లక్షల నగదును మంగళవారం అందజేశారు.

## స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు మరువలేనివి: మండల టిడిపి నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా మే.28, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం:- తెలు గుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ ఆయన పేదలకు చేసిన సేలు ముఖ్యమంత్రిగా సేవలు చేసి సినిమా రంగంలో అగ్రగామిగా నిలిచిన మహానటుడు వారిని తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేని మహెూన్నత వ్యక్తిని బీబీనగర్ తెలుగుదేశం పార్టీ మండల కమిటీ తరఫున ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్మరించుకున్నారు.టిటిడిపి రాష్ట్ర నాయకులు మన సంజీవరావు గడ్డం భాస్కర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జొన్నవాడ భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మోటే వీరేశం, ఉపాధ్యక్షులు రావుల బసవయ్య,దుండిగల రామస్వామి, కార్యని ర్వాహక కార్యదర్శి చిలువేరు బాలయ్య, కోశాధికారి గడ్డమీది సత్యనారాయణ, కార్యదర్శులు రామచంద్ర ముదిరాజ్, మారగొని నరసింహ గౌడ్ తదితరులు ఉన్నారు.



## యాదాద్రి జిల్లాలో కల్తీ పాల గుట్టురట్టు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లిలోని పాల కేంద్రాల్లో మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ముక్తాపూర్ లో కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు ఎస్వోటీ పోలీసులు గుర్తించారు.ప్రశాంత్ అనే వ్యక్తి నుంచి 60 లీటర్ల పాలు,హైడ్రోజన్ పెరాక్సైడ్ 250 ఎంఎల్,ధోల్పూర్ స్కిమ్డ్ మిల్క్ పౌడర్ 8 కిలోలు స్వాధీనం చేసుకున్నారు.కాగా, ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## మాజీ శాసనసభ్యులు బుల్లబ్బాయి రెడ్డి మరణం తీరని లోటు. డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 28 సంపర మాజీ శాసనసభ్యులు అనిశెట్టి బుల్లాబ్బాయిరెడ్డి మరణం తీరని లోటు అని ఏలూరు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, ఉప్పాడ కొత్తపల్లి పూర్వపు ఎంపీడీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. సంపర నియోజకవర్గానికి విశేష సేవలు అందించిన బుల్లాబ్బాయిరెడ్డి గ్రామాలలో త్రాగునీటి సమస్యలు పరిష్కరించి, సిమెంట్ రోడ్డులు వేయించిన ప్రజా నాయకుడిగా పేరు పొందారని ఏలూరు డీపీఓ అన్నారు. ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉండేవారని తను ఉప్పాడ కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాలలో ఎంపీడీఓగా సేవలు అందిస్తున్నప్పుడు మండల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడంలో తన అనుభవాలను పంచుకొనేవారని అన్నారు. మాజీ శాసనసభ్యులు అనిశెట్టి బుల్లబ్బాయి రెడ్డి మరణం చాలా బాధనిపించిందని వారి మృతికి నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు. ఎన్నికల ప్రవర్తన నియామవాళి ఉన్నందున కుటుంబ సభ్యులను కలవలేక పోతున్నానని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.



## ఆత్మకూరు మండల కేంద్రం లో కొలువు దీరిన అక్కమ్మ గార్లు

జన సముద్రం న్యూస్,28 మే,ఆత్మకూరు.అనాదిగా మండల కేంద్రం లో ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తూ ఎంతో నిష్ఠ తో తమ దైవ భక్తి నీ చాటుకుంటున్నారు.మూడు రోజుల పండుగగా అక్కమ్మ గార్లు పరుష జరుగుతుంది మొదటి రోజున గుడికి చెరకు తీసుకు వచ్చి రెండవ రోజున గంప లు అక్కమ్మ గార్లు నీ గుడికి తీసుకువచ్చి మూడవ రోజు ప్రజల దర్శనార్థం అమ్మ నీ గర్భగుడిలో ఎంతో శోభాయమానంగా అలంకరణతో వుంచుతారు.

## రికార్డ్ కలెక్షన్స్ హీరో యన్టీఆర్



జనసముద్రం న్యూస్, విశాఖపట్నం, మే28, స్వర్గీయ ,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ , ఆల్ టైం ఆల్ రౌండ్ స్టార్ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 101 వ జన్మదినోత్సవం సందర్భముగా పలువురు కళాకారులు ఆన్న యన్టీఆర్ కు నివాళులు అర్పించారు ,,చలన చిత్ర రంగంలోని రాజకీయ రంగంలోనూ తనకు తిరుగులేదని యన్టీఆర్ నిరూపించుకున్నారు అని కొందరు కళాకారులు తమ యొక్క నివాళి సందేశం లో పాల్గొన్నారు,,యన్టీఆర్ సినిమాలకు రికార్డ్ స్థాయిలో వసూళ్లు జరిగేవి అని తెలుగు సినిమాని కోట్ల రూపాయల వసూళ్లకు తీసుకెళ్లిన ఘనత యన్టీఆర్ దే నని యన్టీఆర్ వైయస్సార్ వీరాభిమాని ఒకరు పేర్కొన్నారు, పాతాళ భైరవి,మాయ బజార్,దేవతకుడు, గుండమ్మ కథ,కథానాయకుడు, పెత్తందారులు ,అన్నదమ్ముల అనుబంధం,కంచుకోట,దేవుడు చేసిన మనుషులు,సత్యం శివం , దాన వీర శూర కర్ణ,డ్రైవర్ రాముడు,వేటగాడు,కొండవీటి సింహం,బొబ్బిలి పులి,మద్విరాట్ వీర బ్రహ్మేంద్ర స్వామి చరిత్ర,తదితర చిత్రాలు ,ఓన్ వీక్ కలెక్షన్ రికార్డులు సాధించాయి,అని చెప్పారు,,1993 లో రిలీజ్ అయిన , మెజర్ చంద్రకాంత్,చిత్రం 1993 ఆల్ టైం రికార్డు చిత్రమని 73 సెంటర్లలో శతదినోత్సవన్ని జరుపుకుంది అని చెప్పారు,,



## ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు నిర్వహించిన టిడిపి ఇంచార్జ్ = ముక్కా రూపానంద రెడ్డి

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 28ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజక వర్గం ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నటసార్వభౌమ పేదల పెన్నిధి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా భారీ కేక్ తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యకర్తలు ఎన్డీఏ కూటమి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని భారీ కేక్ కట్ చేసి ఓ బహుత్తరమైన పండగ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి చేతుల మీదుగా నియోజక వర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలు అందరికీ స్వయంగా తినిపించిన రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా.రూపానంద రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు భారీ సంఖ్యలో నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలకు స్వచ్ఛందంగా పాల్గొనడం నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలను సోదర భావంతో ఎంతో గొప్ప అభిమానం చూపిస్తున్న రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా.రూపానంద రెడ్డి

## పమిడిముక్కల మండల పరిధిలో అన్ని రాజకీయ పార్టీ ముఖ్య నేతలతో ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు మాట్లాడుతూ

జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.28. పమిడిముక్కల మండలం పమిడిముక్కల గ్రామంలో మండల పరిధి లోఅన్ని రాజకీయ పార్టీల ముఖ్య నేతలతో .. పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం కిషోర్ బాబు మాట్లాడుతూ..సార్వత్రిక ఎన్నికలు - 2024 అనంతరం జరిగే అల్లర్లు/గొడవలు దృష్టిలో పెట్టుకొని, కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాలు ప్రకారం.ఈరోజు గుడివాడ డిఎస్పీ పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో, లిపమిడిముక్కల ఎస్సై కె.శ్రీనివాసు ఆధ్వర్యం లో శాంతిభద్రతలకు విగాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ కిషోర్ బాబు హెచ్చరించారు.జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడే రోజున ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు గాని, బాణ సంచాలు కాల్చడం గాని డీజేలకు గాని ఎలాంటి అనుమతి లేదులిఎలక్షన్ ఫలితాలు దృష్ట్యా ఎలాంటి గొడవలకు పాల్పడవద్దని కేసుల్లో ఇరుక్కోవద్దని నాయకులకు కార్యకర్తలకు యువతకు తెలుపు ఎవరు కూడా బహిరంగంగా గాని సోషల్ మీడియా ద్వారా గాని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు గాని పోస్టులు గాని పెట్టవద్దు ఎన్నికల నియమావళిని అందరూ చూసే తప్పకుండ పాటించాలి సెక్షన్ 30 పోలీస్ యాక్టివ్ మరియు సెక్షన్ 144 అమల్లో ఉన్నాయి చట్టం దృష్టిలో అందరూ సమానులే చట్టాన్ని



అతిక్రమించినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం కిషోర్ బాబు హెచ్చరించారు

# స్వర్గీయ అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా - ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులర్పించిన గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.28. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకోచ్చా-మరో వారం రోజుల తర్వాత వచ్చే అధికార ప్రకటనతో భారీ మెజారిటీతో గుడివాడలో టిడిపి జెండా ఎగరవేసి ఎన్టీఆర్ ఘన నివాళి అర్పిస్తా :వెనిగండ్ల రాముఆ మహనీయుడి 101వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ అన్న ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్న రాము. తెలుగు జాతి ఉన్నంతకాలం, తెలుగు ప్రజల మనస్సుల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా ఉంటారు.వెనిగండ్ల రాము పాయింట్స్తెలుగు ప్రజల ఆత్మబంధువు అన్న ఎన్టీఆర్. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన వ్యక్తి ఎన్టీఆర్ .తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్.పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపిన గొప్ప పాలనా దక్షుడు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారు.ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు.



# నిరంతర నిఘా పర్యవేక్షణలో స్ట్రాంగ్‌రూమ్‌లు

## జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి సంయుక్తంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 28 ఏలూరు,మే,28:ఎన్నికలు ముగియగానే ఈవిఎంలను అత్యంత భద్రతా ఏర్పాట్లతో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచి నిరంతర నిఘాలో ఉంచడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం స్థానిక సర్.సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లకు ఏర్పాటు చేసిన సీళ్లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్లలో వారు సంతకం చేశారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రతా, సిసి కెమేరాల నిఘాలో ఉంచడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత రిటర్నింగ్ అధికారులతోపాటు జిల్లా ఎస్పీ, తాము నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి అధికారులతో పరిశీలించి సందర్శకుల రిజిస్టర్ లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారులు ఎం. ముక్కంటి, కె.భాస్కర్,ఏలూరు మునిసిపల్ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి. లక్ష్మీనారాయణ, పోలీసు అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.



## ఏలూరు టిడిపి జిల్లా కార్యాలయం నందు 101వ ఎన్టీఆర్ జయంతి వేడుకలు

జనసముద్రము న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 28భూమి ఆకాశం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా ఉంటుంది - ప్రజా క్షేత్రంలో ప్రజలకు నిస్వార్థంగా సేవ చెయ్యటమే టిడిపి సిద్ధాంతం - దాన్ని ఆచరించటమే ఆ మహనీయుడికి మనం ఇచ్చే ఘన నివాళి “ : చింతమనేని ప్రభాకర్.ఏలూరులోని టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఎన్టీయార్ 101వ జయంతి వేడుకల్లో పాల్గొని ఘన నివాళులు అర్పించిన చింతమనేని ప్రభాకర్ఏలూరు,మే28: ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం నిస్వార్ధంగా సేవలు అందించటమే తెలుగుదేశం పార్టీ సిద్దాంతం అని, దాన్ని ఆచరించటమే ఆ మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకు అందించే నిజమైన ఘన్ నివాళి అని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.నవరస నటనా సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 101వ జయంతి సందర్భంగా ఏలూరులోని జిల్లా టిడిపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఎన్టీయార్ జయంతి వేడుకల్లో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. అన్న ఎన్టీయార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ బడేటి చంటి సహా పలువురు టిడిపి నాయకులతో కలిసి కలిసి భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ,“పార్టీని పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చి రాజకీయంగా తనలాంటి వాళ్లకు ఎంతో మందికి రాజకీయ జన్మనిచ్చిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని అన్నారు . ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పనిచేసే ఒక కర్మాగారం స్థాపించి ఏ రకమైన స్వార్థం లేకుండా నిస్వార్థంతో పనిచేస్తూ, పేదవారికి అండగా ఉండడమే పార్టీ యొక్క సిద్ధాంతంగా చెప్పిన గొప్ప వ్యక్తి ఎన్టీయార్ అని అన్నారు. అటువంటి మహనీయుడు ద్వారా స్థాపించబడి, 4దశాబ్దాల పైగా నడిచినటువంటి ఈ పార్టీని ఈ భూమి ఆకాశం ఉన్నంతవరకు ఎవ్వరూ ఎప్పటికి ఏమీ చేయలేరు అని, ఎన్టీయార్ స్థాపించిన పార్టీని మన



నాయకుడు చంద్రబాబు నాయుడు ఆయన అడుగుజాడల్లో ముందుకు తీసుకెళ్లడం, అందుకు అండగా పవన్ కళ్యాణ్ బిజెపి కలిసి రావడం ఇవన్నీ కూడా రాష్ట్రానికి శుభపరిణామాలు అని అన్నారు. త్వరలోనే ఎమ్మెల్యేగా ఏలూరు ను బడేటి చంటి, దెందులూరు ఎమ్మెల్యేగా తాను, జిల్లా మొత్తాని గన్ని వీరంజనేయులు ఆధ్వర్యంలో పార్టీకోసం పోరాడుతూ ఆయా నియోజకవర్గాల్లో కష్టాలు ఎదుర్కొన్న ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటామని, వారంతా సంతోషంగా పండగ చేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపి జన సేన బిజెపి నాయకులు కార్యకర్తలు పోరాడిన విధానానికి ప్రతి కార్యకర్తకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గం ఇంచార్జీ బడేటి రాధా కృష్ణయ్యా (చంటి) సహా పలువురు టిడిపి జనసేన బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విజయపురిసౌత్ లో ఘనంగా జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకలు

జనసముద్రంన్యూస్,మే28, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం. మాచర్ల మండలంలోని విజయపురిసౌత్ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత, టీడీపీ పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అవతరణ వేడుకలను జెండా ఎగరవేయనున్న కలెక్టర్ రాహుల్ రాజ్

జన సముద్రం న్యూస్, మే 28, (మెదక్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈసారి కలెక్టర్ రాహుల్ రాజ్ జాతీయ జెండా ఎగరవేయనున్నారు వేడుకల్లో భాగంగా ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు ఇదివరకు మంత్రులు లేదా ఇతర ప్రజాప్రతినిధులు జెండా ఎగరవేసేది కానీ ఈసారి ఎలక్షన్ కోడ్ ఉన్నందున అధికారులు జెండా ఎగురవేయాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని తెలిపారు



## భౌతిక కాయానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా మే.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం నమాత్ పల్లి కాంగ్రెస్ పార్టి గ్రామశాఖ అధ్యక్షులు మట్ట బాలకృష్ణగౌడ్ తల్లి గారైన కౌసల్య భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ మరియు డిసిసి ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ లు నివాళులర్పించి వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.10000/- ఆర్థికసహాయం అందించడం జరిగినది.



## వరి గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ కు విద్యుత్ తీగలు తగలడంతో అగ్ని ప్రమాదం

జనసముద్రం : మే 28 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )



పెద్దపల్లి మండలంలో నిమ్మనపల్లి గ్రామ రోడ్డు ప్రక్కన కాల్వకట్ట నుండి వరిగడ్డి లోడ్ తో చందపల్లికి వెళ్తున్న ట్రాక్టర్ నెం .టీఎస్22టి9213 ట్రాలీ నెం. టీఎస్ 22 టి 2175 విద్యుత్ తీగలు తగిలి అగ్నిప్రమాదం సంభవించింది. ఇట్టి ప్రమాద వార్త అందడంతో హుటాహుటిన బయలుదేరి సంఘటన స్థలంకు చేరుకొని అగ్ని ప్రమాదాన్ని పూర్తిగా నివారించనైనది. చుట్టు ప్రక్కల మంటలు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకుని ట్రాక్టర్ యజమాని గిడుగు రమేష్ చందపల్లి వరిగడ్డి యజమాని తోట పెద్దన్న చందపల్లి వాళ్ల వారిని వివరాలు , అగ్ని ప్రమాద నష్ట వివరాలు అడిగి తెలుసుకోనైనది ట్రాక్టర్ ట్రాలీ నష్టం విలువ సుమారుగా 2 లక్షల రూపాయలు వరకు నష్టం వాటిల్లినట్లుగా తెలిపారు. వరిగడ్డి నష్టం విలువ 5 వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది 1.డి.శ్రీనివాస్ ఎస్ ఎఫ్ ఓ,2.పి.మహేందర్ రెడ్డి ఎల్ ఎఫ్, 3.పి, రవీందర్ డి ఎల్ ఓ పి ,4.పి.మనోహర్ ఎఫ్ ఎం, ఏం ప్రవీణ్ కుమార్ ఎఫ్ఎం పాల్గొన్నారు.



## టీడీపీ ఆఫీసులో ఘనంగా నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి వేడుకలు



జనసముద్రం న్యూస్, మే28, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచన మేరకు మాచర్ల పట్టణంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడునం దమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా మాచర్ల పట్టణ తెలుగు దేశం పార్టీ ఆఫీస్ నందు పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావుఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది.



## నరసరావుపేటకు తొలిసారిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా,డిజిపి హరీష్ కుమార్ గుప్తా

జనసముద్రంన్యూస్,మే28, పల్నాడు జిల్లా, నర్సరావుపేట. జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి శ్రీ కేష్ బి లాట్కర్,జిల్లా ఎస్పీ మల్లికా కార్గ్, జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా రెవిన్యూ అధికారి వినాయక, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి సరోజ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల కౌంటింగ్ సన్నద్ధత, శాంతి భద్రతల నిర్వహణపై సమీక్షబిసమా వేశంలో ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా,డిజిపి హరీష్ కుమార్ గుప్తా, జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ బి లాత్కర్,ఎస్పీ మల్లికా కార్గ్,మరియు అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలను మ్రొక్కండి

జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే 28, ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం మండంలోని వృద్ధాశ్రమంలో మొక్కలు నాటుతున్న పర్యావరణ ప్రియులు. కొయ్యలగూడెం: మొక్కలను మ్రొక్కండి భవిష్యత్తు తరాల వారికి మార్గదర్శకులు కండి అంటూ పర్యావరణ ప్రియులు పిలుపునిచ్చారు. సోమవారం కల్పవృక్షం వృద్ధాశ్రమంలో డాక్టర్ కొండముది దిలీప్ కుమార్, శ్యామల వివాహ వార్షికోత్సవ నిర్వహించారు. కొయ్యలగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మనిషి మనుగడకు చెట్లు ప్రధానమని వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెండు ఎకరాల విస్తీర్ణంలోని ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను రోటరీ క్లబ్ సభ్యులు, మరియు ఎంఆర్పిఎస్ నాయకులు, మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలసి నాటారు. కొయ్యలగూడెం నుండి మొదలుకొని జంగారెడ్డిగూడెం జాతీయ ప్రధాన రహదారిపై రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కొయ్యలగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వీరవరపు నివాస్ ప్రెస్ క్లబ్ ప్రధాన



కార్యదర్శి జొన్నకూటి మహేష్ మన్నే దుర్గా యాదవ్ మువ్వా సుబ్బు యాదవ్ భారతీయ జనతా పార్టీ ఏలూరు పార్లమెంటు జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు చిటికిన రమేష్ కల్ప వృక్షం వృద్ధాశ్రమం నిర్వాహకులు మాదేటి అప్పలరాజు మాదేటి సత్యనారాయణ యాతం సత్యనారాయణ దారం సత్తిరాజు సొలస శ్రీనివాసరావు కొల్లేపర వెంకటేశ్వరరావు అబాదాసుల వేణు బొబ్బర చినరాజు మేడిన కన్నయ్య రామకృష్ణ రాంబాబు కూతాడి రాజు పాల్గొన్నారు.

## వైద్య నారాయణ అన్న పదానికి పూర్తి నిర్వచనం తెలుపుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న డాక్టర్ దిలీప్ కుమార్ దంపతుల సేవలు ప్రశంసనీయం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్,మే 28, ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం మండలంలోని వైద్యో నారాయణ అన్నపదానికి పూర్తి నిర్వచనం చెబుతూ వైద్య రంగంలో తనదైన శైలిలో దూసుకు వెళుతూ ఎంతోమంది పేదల ప్రాణాలను కాపాడుతున్న కొయ్యలగూడెం సురక్ష హాస్పిటల్ అధినేత కే దిలీప్ కుమార్ శ్రీమతి శ్యామల దంపతుల పెళ్లిరోజు వేడుకలు కొయ్యలగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొయ్యలగూడెం లోని కల్పవృక్షం వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వీరవరపు నివాస్ అన్నారు ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని అన్నార్తులకు వృద్ధులకు పెళ్లిరోజు సందర్భంగా భోజనాలు పంపిణీ చేసినట్లు నివాస్ పేర్కొన్నారు ముందుగా డాక్టర్ దిలీప్ కుమార్ శ్యామల దంపతులు తో కేక్ కట్ చేపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన. వారు తెలిపారు ప్రెస్ క్లబ్ సభ్యులు మిఠాయిలను పంపిణీ చేసిన అనంతరం భోజనాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో మెట్ట ప్రాంతమైన ఏజెన్సీ లాంటి గ్రామాలకు కనీసం బస్సు సౌకర్యం లేని గ్రామాలకు ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహించి మందులు పంపిణీ చేసి నిత్యవసర సరుకులు వంటివి పంపిణీ చేసిన ఘనత డాక్టర్ దిలీప్ కుమార్ కే దక్కుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నివాస్ అన్నారు కొయ్యలగూడెంలో వైద్య సేవలు ప్రారంభించడం ద్వారా ఎంతో మంది పేదలను ఆదుకోవడం ఉచితంగా వైద్యం అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఎక్కడా లేని విధంగా అతి తక్కువ ధరలకు వైద్య సేవలు అందించడంతో పాటుగా అనుభవజ్ఞులైన వైద్యులు చేత హాస్పటల్ నడుపుతూ మెట్ట ప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ దిలీప్ కుమార్ మరిన్ని శాఖలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్యం అందించాలని భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చిటికిన రమేష్ అన్నారు ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు సురక్ష



హాస్పిటల్ నుంచి సేవలందడం సంతోషకరంగా ఉందని కొయ్యలగూడెం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జొన్నకూటి మహేష్ అన్నారు ఈ కార్యక్రమంలో గుడిమెట్ల గంగాధరరావు వృద్ధాశ్రమం నిర్వాహకులు మాదేటి అప్పలరాజు మాదేటి సత్యనారాయణ యాతం సత్యనారాయణ దారం సత్తిరాజు సొలస శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు కొల్లేపర బొబ్బర చినరాజు అబ్బా దాసుల వేణు మేడిన కన్నయ్య రామకృష్ణ రాంబాబు రాజు మండే దుర్గ యాదవ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జొన్నకూటి మహేష్, ప్రెస్ క్లబ్ సభ్యుడు ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి మువ్వ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.28. ఎన్టీఆర్ 101 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన బాపులపాడు మండల తెదేపా నాయకులుతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అద్యక్షులు స్వర్గీయ శ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెదేపా కమిటీ ఆద్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బాపులపాడు మండల తెదేపా అద్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా వెలుగొందుతున్న వేళ మంచి సంపాదన వదులుకొని ఆదరించిన ప్రజల బాగుకోసం రాజకీయ క్షేత్రంలో దిగి సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, తెలుగువారి ఆత్మగౌరవం విరబూయించిన కారణజన్ముడు ఎన్టీఆర్ అని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ళ సూర్య నారాయణ ప్రసాద్ (సూర్యం) మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, అప్పటి కాంగ్రెస్ దుష్ట పరిపాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి నవమాసాల దశలోనే ఆంధ్రప్రదేశ్ అధికార పీఠాన్ని అదిష్టించి కుటిల రాజకీయాలకు సమాది కట్టి, రాజకీయాల్లో, పరిపాలనలోనూ ఎన్టీఆర్ తనదైన శకాన్ని సృష్టించుకొనంనారని తెలిపారు. ఏ ఆశయాల కోసమైతే ఎన్టీఆర్ పార్టీని స్థాపించారో అవే



ఆశయాల కోసం నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుటలలో, జన హృదయాలలో ఎన్టీఆర్ చిరస్మరణీయులే అని తెలుపుతూ అలాంటి గొప్ప వ్యక్తికి భారతరత్న ప్రకటించాలని రాబోయే ఎన్డీయే కూటమి ప్రభుత్వం తప్పక కృషిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి, వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, మేడికొండ సోంబాబు, మొవ్వ వేణుగోపాల్, కొండపల్లి వెంకన్న, సజ్జా చలమారావు, చలసాని శ్రీనివాసరావు, మండాది రవీంద్ర, మజ్జిగ నాగరాజు, భాను కుమార్, మైలవరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవులకి..!! బ్రహ్మదేవుడు రాసిన తలరాతని, నేను మారుస్తాను... అంటున్న అమరమ్మ,,, అలియాస్ కావమ్మ

**కుదిరితే మోసం..! కుదరకపోతే నయ వంచన చేయడం.. అది ఆమె నైజాం..**

**ఒక భక్తుడిని పెళ్లి చేసుకొని...!! దేవత విగ్రహాల పక్కనే దుర్మార్గపు పనులు చేయడం.... హిందూ ధర్మానికి విరుద్ధం.**

**ఇటువంటి వారికి గ్రామంలో పెద్దమనుషులమనే చెప్పుకుంటూ... అటువంటి వారికి వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకులు.**

**నాయకుల అండ చూసుకొని...?? భక్తులని కొట్టడం, ఈ పనులు చేయడం తప్పు కదా అమ్మ అంటే... వాళ్ళిద్దరు కొడుకులు చేత కొట్టించడం కూడా జరుగుతున్నది...**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 28 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అనంతరాజుపేట పంచాయతీలో... ముకట్ల అమరమ్మ... అలియాస్ కావమ్మ దేవత పేరు చెప్పుకొని. మానవులకి, మూగజీవులకి, కావమ్మ దేవత అంటూ తన సొంత ఇంట్లోనే పూజలు చేస్తున్నానని ఎటువంటి మానవులకైనా బ్రహ్మ రాసిన రాతను కూడా..!! నేను తిరగరాస్తానని చెప్పుకుంటూ..!! వచ్చిన భక్తులకు మాయ మాటలు చెబుతూ. వాళ్ల దగ్గర ఉన్న బంగారు మరియు డబ్బులు కాజేస్తూ, ఎంతోమంది దగ్గర అబద్ధాలు బూటకపు మాటలు చెప్పి ప్రజలు మభ్యపెడుతున్నదని కొంతమంది భక్తులు పోలీస్ స్టేషన్లో కూడా కేసు పెట్టడం జరిగినది, అంటూ చెప్పుకొస్తున్నారు, అంతేకాక కొంతమంది ఏకంగా పోలీస్ హోమ్ డిపార్ట్మెంట్ పెద్దలకే చెప్పడం జరిగినది. కొంతమంది అయితే స్పందనలో కూడా కేసు ఇవ్వడం జరిగినది... వీటి మీద కొంతమంది స్పందించిన అధికారుల్ని గ్రామంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులు ఆఫీసర్లను కూడా రానివ్వకుండా మా ఊరు పంచాయితీ, మా ఊరు మద్యస్థాలు, మేము చూసుకుంటాం అంటూ న్యాయం జరగనీయకుండా చేస్తూ..?? ఇటువంటి దొంగ స్వాములకే మద్దతుగా మాట్లాడుతూ.. దేవతల పేర్లు పెట్టుకుని ఇటువంటి మోసగాళ్లకే మద్దతు ఇవ్వడం జరిగిందని నష్టపోయిన వ్యక్తులు విలేకరుల వద్దకు వచ్చి వాపోడం జరిగినది. అంతేకాక అందులోని ఒక భక్తుడు నేను దగ్గరగా 25 లక్షలు వరకు నష్టపోయాను మీ ఆరోగ్యము బాగుండాలన్నా నీవు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలన్నా... “బాల నన్ను నువ్వు పెళ్లి చేసుకో”..!! అని ఆరు సంవత్సరాలగా ఆమె దగ్గరే పెట్టుకుని అతనికి ఒంటి మీద బట్టలు లేకుండా చేసి పంపించడం జరిగినది, అని చెప్పుకొచ్చాడు.. ఇప్పుడు నాకు సరైన న్యాయం జరగకపోతే అనంతరాజుపేటలో కావమ్మ దేవత అని చెప్పుకుంటూ ప్రజలును మభ్య పెడుతున్న ఆ దొంగ ఇంటి వద్దనే నేను ఆత్మహత్య చేసుకుని చనిపోతానని, నా సావుకు మూల కారణము నాకు మద్దిస్తం చేస్తానని అతనికి న్యాయం చేస్తానని చెప్పిన పెద్దలు... మరియు మోహన్ గౌడ్ ఎస్ ఐ... అంత ముందున్న సీఐ మరియు పోలీస్ పెద్దవారు, అని మీ విలేఖలు ఎదురుగా చెపుతున్నాను నేను రాతపూర్వకంగా కూడా రాసిస్తాను వాటిని పాంప్లెట్స్ రూపంలో ప్రతి ఒక్కరి పేరు పెట్టి, మన జిల్లా మొత్తం పంచి, అదే దేవత అని చెప్పుకుంటున్న నా దగ్గర తాళిబొట్టు కట్టించుకున్న నా భార్య అయినటువంటి దొంగ దేవత ముక్కోట్ల అమర్ అమ్మ అలియాస్ కావమ్మ... ఇంటి ముందరే నేను చనిపోతాను అని చెప్పుకొచ్చాడు,, అంతేకాక హిందువుల సంప్రదాయాన్ని మట్టి కలిపినటువంటి ఇటువంటి వ్యక్తులని క్షమించకూడదని, కొన్ని వీడియోలు, కొన్ని పేపర్ స్టేట్మెంట్లు చూసిన తర్వాత ప్రజలు, విశ్లేషకులు, చెప్పుకొస్తున్నారు, మిగతా వార్తని మరుసటి రోజున సంచలన నిజాలతో బయటపెట్టడం జరుగుతున్నది....?